# GREEN VALLEY
# గ్రీన్ వ్యాలీ

Volume : 03 | Issue : 09 | Month : SEP- 2012 ఆధ్యాత్మిక మాస పత్రిక : రూ.5/-




## “అనుదినము నూతనముగా ఆయనకు వాత్సల్యత పుట్టుచున్నది.”

- విలాప॥ 3:23.

## ఎడిటోరియల్ బోర్డ్ (Editorial Board)

గౌరవ సంపాదకులు : శ్రీమతి పి.ఎల్.దానమ్మ. ॥ సంపాదకులు :రెవ.పి.బి.తుకారామ్.

సహాయ సంపాదకులు : రెవ. జి.జాన్ పీటర్. ॥ డి.టి.పి :బ్రదర్.కె.జాన్ బాబు.

సర్కులేషన్ : బ్రదర్. జి.శ్యామ్ ప్రసాద్. ॥ ప్రార్థన గుంపు :ఉమెన్స్ సమాజం.GVM


# - విషయసూచిక -

| అంశములు | | పేజీ |
|---|---|---|
| 1. వ్యక్తిగతంగా మీతో..(దేవుని ఎరుగువారు) ఎడిటోరియల్ | - | 3 |
| 2. చెలి మరియు దాస్యము (రెవ. జాన్ పీటర్) | - | 5 |
| 3. HEARTY GREETINGS : బిషప్ మల్లవరపు ప్రకాష్ | - | 10 |
| 4. మీ కొరకు ప్రార్థన చేయబడును | - | 10 |
| 5. SUNDAY SCHOOL : సండేస్కూల్ పిల్లల చిట్టి పొట్టి కథలు | - | 11 |
| 6. ప్రభువుతో నడవడమే సిసలైన విశ్వాసము (రెవ.టి.ఎ.ప్రభుకిరణ్) | - | 12 |
| 7. SINGHJI'S STUDIO & STORES (Photo, Video, Computer, Mobile) | - | 13 |
| 8. PENTECOSTAL PASTORS FELLOWSHIP | - | 13 |
| 9. యెహోవాయే నాకు బలము నిచ్చువాడు (ఇవా॥పి.రాణి) | - | 14 |
| 10.నిజ క్రైస్తవుడు (రెవ.డా.కె.బెంజమిన్) | - | 15 |
| 11. MARRIAGE ANNIVERSARY GREETINGS : కరుణాకర్, జ్యోతి | - | 17 |
| 12. ప్రతిదానికి కారణం ఉంది (రెవ.రత్నం ఫ్రాన్సిస్) | - | 18 |
| 13. GREEN VALLEY CHURCH TIMINGS | - | 19 |
| 14.ప్రార్థన విన్నపములు (సంఘమునకు సొంత ఆరాధన స్థలము) | - | 20 |
| 15. గ్రీన్‌వ్యాలీ సంఘములో మేలులు పొందినవారి సాక్ష్యాలు | - | 21 |
| 16. గ్రీన్‌వ్యాలీ ఆధ్యాత్మిక మాస పత్రిక ప్రకటన వివరములు | - | 21 |
| 17. OBITUARY : పాస్టర్ యేసన్న గారు, శాంతవర్ధన్ గారు | - | 22 |
| 18.ఈ పరిచర్యకు స్పాన్సర్ చెయ్యాలనుకునేవారు సంప్రదించండి | - | 22 |
| 19. BIRTHDAY GREETINGS : ప్రవీణ్, కె.మధు కుమార్ | - | 23 |
| 20.1000 Times Blessings : అమిత్, బిషప్ కె.సి.మాత్యూ | - | 23 |
| 21. నూతన షాపు ప్రారంభోత్సవము : సంజీవ్ కుమార్ | - | 23 |
| 22.GREETINGS : జన్మదినము : (శ్యామ్ మాత్యూస్), | - | 24 |
| వివాహము : కరుణాకర్, జ్యోతి & నిర్మల్, దివ్య | - | 24 |



## వ్యక్తిగతంగా మీతో ...

# దేవుని ఎరుగువారు

**"తమ దేవుని నెరుగు వారు బలముకలిగి గొప్ప కార్యములు చేసెదరు."** దానియేలు 11:32.

ప్రభువునందు ప్రియులైన **"గ్రీన్‌వ్యాలీ"** పాఠకులకు, ప్రభువైన యేసుక్రీస్తు వారి అద్వితీయ శుభనామములో వందనాలు. **గ్రీన్‌వ్యాలీ** పత్రికలో వస్తున్న వ్యాసాలు, కధనాలు అనేకమందిని ఆత్మీయంగాను, మేలుకరముగాను ఉంటున్నాయని తెలియపరచుచున్నందుకు వారందరికి మా వందనాలు.

ఈ సెప్టెంబర్ నెలలో టీచర్స్ డే అని తెలుగులో బోధకుల/ఉపాధ్యాయుల దినోత్సవం అని సర్వేపల్లి రాధాకృష్ణ గారి జన్మదినం సందర్భంగా జరుపుకుంటారు మంచిది.

మనకు ఒక మంచి బోధకుడు ఉన్నాడు. ఆయన మాటలు వింటే ఆదరించబడతాము, ఆయన మాటలు వింటే ఓదార్చబడతాము, ఆయన మాటలో స్వస్థత ఉన్నది, ఆయన మాటలో అధికారం ఉంది, ఆయన మాటలో క్షమాపణ, ఆయన మాటలో నిత్యజీవం ఉన్నది. ఆయన మాటలో సర్వము గుప్తమైయున్నవి. భక్తుడైన దావీదు అనుభవం మీకు గుర్తుచేస్తున్నాను. **కీర్తనలు 62:11 - "బలము తనదని ఒక మారు దేవుడు సెలవిచ్చెను, రెండు మారులు ఆ మాట నాకు వినబడెను."** దేవునిచేత ప్రేమింపబడినవారలారా! ఒకసారి విన్నమాట దావీదుకి రెండు మార్లు వినబడటం ఏమిటి? ఒకటి బాహ్య చెవులు, రెండవది ఆత్మీయ చెవులు.

1) బాహ్య చెవులు : పశుపక్ష్యాదులు మనుష్యులు ప్రతివిధమైన శబ్ధము ఆలకిస్తారు.

2) ఆత్మీయ చెవులు : దేవుని స్వరమును మాత్రమే గుర్తించగలదు. **"నా గొర్రెలు నా స్వరమును వినును" "చెవులు గలవాడు వినును గాక"** అని యేసయ్య చెప్పుచున్నాడు. బోధకుడు కంటే శిష్యుడు అధికుడు కాదు. **గురువుగారి స్వరమును వినే శిష్యులు కావాలి.**

దేవుని సన్నిధిలో ప్రార్థించుచున్నప్పుడు తమ దేవుని ఎరుగువారు బలము కలిగి గొప్ప కార్యములు చేసెదరని తెల్పిన ప్రభువుకి స్తోత్రం. నీవు గొప్ప కార్యములు చెయ్యాలి అంటే దేవుని తెలుసుకోని ఉండాలి. ఆయనను తెలుసుకుంటే బలం కలిగి ఉంటావు. అనేకమంది దేవుని తెల్సుకుంటారు కాని బలము పొందుకుంటారు. కాని, ఆయన కార్యాల కొరకు వెనకడుగు వేస్తారు. సమాజం ఏమంటుందో బంధువులు, మన చుట్టుపట్ల వారు ఏమనుకుంటారో అని దేవుని వాక్యం మీకు బలము సమకూర్చునని వ్రాయుచున్నాను.

**అపో.కార్య॥ 10:2** కొర్నేలి దేవుని ఎరుగనివాడు, కాని భక్తి కలిగినవాడు, యధార్ధపరుడు, నీతిమంతుడు. అతనికి దేవుడు దర్శనములో పేతురును

సంఘమునకు సొంత ఆరాధనా స్థలము చాలా అవసరమైయున్నది. దయచేసి ప్రార్థించ మనవి.

పిలిపించుకోని ఆయన చెప్పు మాటలు వినమని చెప్పాడు. ఆ కొర్నేలి తన స్నేహితులను, బంధువులను తన గృహమునకు ఆహ్వానించి పేతురు కొరకు కనిపెట్టుచుండిరి అని వాక్యం తెలుపుచున్నది. **అపో.॥ 10:24.**

అందుచేత ప్రభువు... **నా గొర్రెలు నా స్వరము వినును.** ఆయన స్వరము వినగల్గితే ఆయన చెప్పే బోధ అర్థం అవుతుంది. అర్థమయిన బోధ వ్యర్థం కాక పాపములు మాని పశ్చాత్తాపం పొందినప్పుడు, మనము క్షమాపణ పొందుకొని, పరిశుద్ధాత్మను పొంది బలముగల గొప్ప కార్యములు చేస్తాము. పరిశుద్ధ గ్రంథంలో అనేకమంది గొప్ప కార్యాలు చేసారు. బలమైన కార్యాలు కొరకు ఎన్నుకోబడ్డారు. మరి నీవు?

ఒక అన్యుని గూర్చి సమాజ పెద్దలు చెప్పుచున్న మాటలు.. **"నీవలన మేలు పొందుటకు అతడు యోగ్యుడు."** అన్యుడు చేసిన పనులు ఏమిటి? **(1) మన జనులను ప్రేమిస్తున్నాడు (2) సమాజమందిరాలను తానే కట్టించెను. లూకా 7:4-5.**

అతడు దేవుని ఎరిగి బలమైన కార్యాలు చేస్తున్నట్టుగా అతని విశ్వాసం గొప్పదని యేసయ్య ఆశ్చర్యపడెను. నీవు చేసే గొప్పపనులు, బలమైన విశ్వాసం చూసి నీకు మేలు చేస్తాడు. తన పరిచర్యలో మిమ్మును బలపరచి వాడుకోవాలని ప్రార్థన.

ప్రభువు ఆదరణ, కృప మీకెల్లరుకు తోడైయుండును గాక!. ఆమెన్!!.

ఇట్లు ప్రభు పరిచర్యలో
దైవజనులు **పెండ్యాల భక్త తుకారామ్..**


## COMPUTERS REQUIRED



## 2 COMPUTERS

(Overall Cost = 35,000/-) are **REQUIRED** to this Magazine Ministry, which is a part of **GREEN VALLEY MINISTRIES.**

U can Sponsor 1 Computer also (=17,000 /-)



**God has broken the chains of financial crisis in so many families who have sponsored to this Magazine Ministry. Through their testimonies they have stated that GOD HAS LIFTED THEM HIGH.**

When this Magazine knocks the door of some houses, they have stated that, they have got freedom over financial crisis. And all these people have stated their testimonies through letter to our Ministry. Thank GOD for doing miracles in their lifes. So, Why don't you need to be blessed now ? **This is GOD's ministry.** GOD wants the doors of heaven to be opened and shower his blessings on you, your family & your descendants. So, Sponsor according to the GOD's will and burden in your heart.


"Do not neglect to do good and to share what you have, for God is pleased with such sacrifices".Heb 13:16.
According to the Scriptures GOD Bless you in abundance in all aspects of your life...



సంఘమునకు సొంత ఆరాధనా స్థలము చాలా అవసరమైయున్నది. దయచేసి ప్రార్థించ మనవి.

# చెఱ మరియు దాస్యము

పాస్టర్. జాన్ పీటర్
9885247526

**ప్ర**భువు నందు ప్రియ గ్రీన్‌వ్యాలీ (సంఘు) పత్రిక పాఠక సోదర, సోదరీమణులారా! మన రక్షకుడు, ప్రభువు మరియు క్రీస్తయి ఉన్న నజరేయుడైన యేసు దివ్య నామములో తామెల్లరికి శుభాభివందనములు తెలియజేయు చున్నాను. ఈ పత్రిక మరియు ఈ ఆర్టికల్ చదివే అవకాశము మరియు భాగ్యము క్రైస్తవేత్తర సోదర, సోదరీలకు ఒకవేళ ప్రభువు ఇచ్చినచో వారికి కూడా నా హృదయపూర్వక శుభములు, వందనములు తెలియజేయు చున్నాను. ఈ పత్రిక మరియు ఈ ఆర్టికల్ చదువుట ద్వారా తామెల్లరు ఆత్మీయ క్షేమము పొందుకొనుటయే మా ఆశ మరియు పరలోకపు తండ్రి అయిన పరిశుద్ధ దేవుని చిత్తము.

ప్రియస్నేహితులారా! గ్రీన్‌వ్యాలీ ఆగష్టు సంచికలో స్వేచ్ఛ మరియు స్వాతంత్ర్యము అను పేరున పరిశుద్ధాత్మడు వ్రాసిన వ్యాసము తమరు చదివినారని నమ్ముచున్నాను. ఒకవేళ చదవనిచో దయతో చదవండని మనవి చేయుచున్నాను. ఏలయనగా! దేవుడు తన స్వరూపములో తనపోలిక చొప్పున తన సంతోషము, ఆనందము మరియు సహవాసము కొరకు సృష్టించుకొనిన మానవుడు వాటి స్థానములో చెఱ మరియు దాస్యమును ఎందుకు పొందుకొనినాడు? ప్రేమా పూర్ణుడైన దేవుడు పరలోకపు తండ్రిగా ఎట్టి కృపను చూపినాడు అన్నది అర్థము చేసికొనుటకు మరియు ఆత్మీయ క్షేమాభివృద్ధి పొంది, ఉత్తమము, అనుకూలము మరియు సంపూర్ణమై యున్న దేవుని చిత్తప్రకారము మనమందరము ప్రభువైన దేవుని సేవించుటకును మరియు జీవించుటకును సహాయపడును.

## చెఱ (Captivity) :

పరిశుద్ధ బైబిలు గ్రంథములో చరిత్ర ప్రకారము యూదుల జీవిత కాలములో న్యాయాధిపతుల కాలముందు, గ్రీకుల మరియు రోమీయులను అన్యజనుల పరిపాలనా కాలములో దేవుని ప్రజలనబడిన యూదులు తమ స్వాతంత్ర్యము కోల్పోయి ఇతర పరిపాలకుల చెఱలోనికి అనగా వారికి దాసులై, దాస్యము లేక సేవకులగుటకు పట్టబడిన స్థితిని సూచించుచున్నది.

అదే రీతిగా ఏ చారిత్రక సంఘటనలతో సంబంధము లేకుండా సాధారణము గా 'బందీలు మరియు దాసులు, దాసీలు అను స్థితిని

సంఘమునకు సొంత ఆరాధనా స్థలము చాలా అవసరమైయున్నది. దయచేసి ప్రార్థించ మనవి.

సూచించుటకు' కూడా వాడబడినది. చెఱ జీవితము ఎట్లుండునో పరిశుద్ధ గ్రంథమైన బైబిలు నందు స్పష్టముగా పరిశుద్ధాత్ముడు వ్రాయించినాడు. మచ్చుకు ఈ దిగువ వాటిని ధ్యానపూర్వకముగా గమనించుదము. :

**1.** "దేవుడు ..... **కీర్తన 78:59-64** .... రోదనము చేయకుండిరి"

**2.** "అయితే ఇప్పుడు... **కీర్తన 44:9-16** సిగ్గు నా ముఖమును కమ్మియున్నది"

**3.** "బబులోను... **కీర్తన 147:1-3** ....ఉల్లాసము గోరిరి,"

**4.** "అమ్మోనీయుల ఘనులు తమ రాజగు హానూనుతో ఈలాగున మనవి చేసిరి.. నీ తండ్రిని సన్మానించుటకే దావీదు నీ యొద్దకు ఓదార్చువారిని పంపెనని నీ వనుకొనుచున్నావా? ఈ పట్టణము నాశనము చేయవలెనని దాని శోధించుటకై వారిని అతడు వేగు నిమిత్తమై పంపించియున్నాడు. నీకు తోచలేదా? అంతట హానూను దావీదు పంపించిన సేవకులను పట్టుకొని (చెఱ) సగము గడ్డము గొరిగించి, వారు తొడుగుకొనిన బట్టలను నడిమికి పిఱ్ఱలమట్టుకు కత్తిరించి వారిని వెళ్ళగొట్టెను. ఈ సంగతి దావీదుకు వినబడిన ప్పుడు ఆ మనుష్యులు బహు సిగ్గునొందిరని... **2 సమూ॥ 16:3-5.**

**5** "అష్షూరురాజు..... **యెషయా 20:4-6** ... జెప్పుకొందురు."

క్రీస్తు శకములో 2012 వ సం॥ములో నూతన నిబంధన జనులుగా జీవించు ఓ క్రైస్తవ సోదర, సోదరీ మరియు క్రీస్తును ఎరుగని ప్రియ సోదర, సోదరీమణు లారా! దేవుని పరిశుద్ధాత్మ ద్వారా అపోస్తలుడైన పౌలు నేటి దినములలో జీవించు మానవులందరు హైందవ ధర్మములలో జన్మ పాపము అని పిలువబడిన స్థితి వలన ఎట్టి దుస్థితిలో ఉన్నారో రోమా సంఘమునకు వ్రాసిన పత్రికలో స్పష్టముగా తెలియజేసినాడు.

"నా యందు... **రోమా 7:18-24** ...నన్నేనడు నడిపించును" ఈ లోకములో పుట్టి పెరిగిన ప్రతి పురుషుడు మరియు స్త్రీ శరీర అవయవములలో పాపనియమము ఒకటి వున్నది, అది ఆ వ్యక్తిని చెఱపట్టి లోపరచుకొని కోరని(తప్పు) కీడు(పాపము) చేయించి, కోరు మేలు(పుణ్యము) చేయకుండా దౌర్భాగ్య జీవితము జీవింపచేయుచు ఆ వ్యక్తిని, వ్యసనములు, చెడు అలవాట్ల ద్వారా రోగములు, వ్యాధులు మరియు అకాలమరణమునకు ఈడ్చుకుపోవు చున్నవి. వ్యసనములకు బానిసలను చేయుచున్నవి. దరిద్రతకు గురిచేయు చున్నది. సమాజములలో నేరములు, ఘోరములు జరిగించి పొరుగువారికి అభద్రత మరియు అరాచక పరిపాలన మొదలగు దుష్ఫలితములను విస్తరింప చేయుచున్నవి.

**సంఘమునకు సొంత ఆరాధనా స్థలము చాలా అవసరమైయున్నది. దయచేసి ప్రార్థించ మనవి.**

"... మనుష్యులు స్వార్థప్రియులు, ధనాపేక్షులు, బింకములాడువారు అహంకారులు, దూషకులు, తల్లిదండ్రులకు అవిధేయులు, కృతజ్ఞత లేనివారు అపవిత్రులు, అనురాగరహితులు, అతిద్వేషులు, అపవాదకులు, అజితేంద్రియులు, క్రూరులు, సజ్జనద్వేషులు, ద్రోహులు, మూర్ఖులు, గర్వాంధులు, దేవుని కంటె సుఖానుభవమును ఎక్కువగా ప్రేమించువారు, పైకి భక్తిగలవారివలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించనివారునై యుందురు. **2 తిమోతి 3:2-5** అని పౌలు భక్తుడు తన ఆత్మీయ కుమారుడైన తిమోతికి వ్రాసిన పత్రికలో చెప్పబడిన దుస్థితిలో ఈనాటి ప్రజలు చెఱపట్టబడి, జీవించు చున్నారు అనుటలో ఏమాత్రము సందేహము లేనే లేదు.

**దాస్యము (Bondage) :**

పరిశుద్ధ బైబిల్ గ్రంథప్రకారము "...నీతిమంతులు సింహమువలె ధైర్యము గా నుందురు." **సామెతలు 28:1**
"...ఎల్లమృగములలో పరాక్రమము గలదై ఎవనికైన భయపడి వెనుకకు తిరుగని సింహము..." **సామెతలు 30:30**
"-తప్పించుటకై గొఱ్ఱెల కాపరుల సమూహము కూడిరాగా సింహము కొదమ సింహము వారి శబ్దమునకు భయపడకయు వారి కేకలకు అధైర్యపడకయు తనకు దొరికిన దానిమీద గర్జించునట్లు..." **యెషయా 31:4**

పరిశుద్ధుడైన దేవుడు నీతిమంతుడు, భయమెరుగని ధైర్యశాలి. ఈ దేవుడు తన స్వరూపములో తన పోలిక చొప్పున మానవుని సృజించి సింహమువలె ధైర్యము గల నీతిమంతుడుగా చేసినాడు. ఆ ఆదిమానవుడు దేవుని మాటకు లోబడక అవిధేయత ద్వారా పాపము చేసి సంపాదించుకొనిన దుస్థితి భయపడుట.

"దేవుడైన యెహోవా ఆదామును(ఆది మానవుడు) పిలిచి నీవు ఎక్కడ ఉన్నావు అనెను. అందుకతడు నేనుతోటలో నీ స్వరము వినినప్పుడు దిగంబరు నిగా ఉంటిని గనుక భయపడి దాగుకొంటిననెను.." **ఆది.కా॥3:9-10**

ఆది మానవుడు తన అవిధేయత ద్వారా పాపము చేసి తన అవయవముల లోనికి పాపనియమమును మరియు తన మనస్సులోనికి భయమును తెచ్చుకొని తన గర్భమునుండి ఉద్భవించిన మానవజాతి కంతటికి వాటిని సంక్రమింపచేసినాడు. దీనినే మానవుని పతనము అనినారు. అప్పటినుండి పుట్టిన ప్రతి మానవుడు (పురుషుడు గాని,స్త్రీ గాని) కోరిన మేలు చేయని మరియు కోరని కీడు (పాపము) చేసే చెఱలో బంధీలైపోయినారు. అంతేకాక,

సంఘమునకు సొంత ఆరాధనా స్థలము చాలా అవసరమైయున్నది. దయచేసి ప్రార్థించ మనవి.

పరిశుద్ధ బైబిలు గ్రంథ ప్రకారము "... మీ విరోధియైన అపవాది (సాతాను) గర్జించు సింహము వలె ఎవరిని మ్రింగుదునా అనివెదకుచు తిరుగుచున్నాడు." **1 పేతురు 5:8.** "కాబట్టి, ఆ పిల్లలు రక్తమాంసములుగల వారైనందున ఆప్రకారము మరణము యొక్క బలముగలవానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింపచేయుటకును, జీవితకాలమంతయు మరణ భయము చేత దాస్యమున కు లోబడినవారిని విడిపించుటకును, ఆయన కూడా రక్తమాంసములలో పాలివాడాయెను" **హెబ్రీ 2:14.**

పై లేఖనములను ధ్యానించినచో మనము గ్రహించగలిగే సత్యములతో ఒక ప్రాముఖ్యమైన దేదనగా మానవులు పాపనియమము ద్వారా చెఱలో ఉండుట మాత్రమేగాక, మరణ భయముచేత జీవితకాలమంతా అపవాదికి దాసులు, దాసురాండ్రుల దాస్యము చేయుచున్నారు. దేవుడు పేరట, మతము పేరిట, మానవులలో అనేకులు చేసే మూర్ఖపుపనులు, బుద్ధిహీనులపనులు, అవమానకరమైన పనులు మరియు నేరములకు కారణము. ఈ మరణ (చావు) భయమే అపవాది తన దగ్గరనున్న మరణబలము చేత మానవుల మనస్సులలో రకరకాల భయములు పుట్టించి, నువ్వు ఇలాగు చేయకపోతే, చచ్చిపోతావు లేక ఇలాగు చేస్తే చచ్చిపోతావు అని భయపెట్టి వారిచేత దాస్యము చేయించు కుంటున్నాడు, వాడు వాడి అనుచరగణమైన దయ్యపు ఆత్మయు, బలులు, పూజలు వగైరాలు చేయించుకుంటూ మానవులను పీడించుకు తింటున్నాడు వారిలో అనేకులను పేదరికము, దారిద్ర్యము, రోగములు, వ్యసనములు, వ్యాధులు, సకల అపవిత్ర శరీర క్రియలలోను బంధీలనుచేసి పీడించుచున్నాడు

అందుకే దీనిని పాపమరణముల నియమముఅని బైబిలు గ్రంథము నిర్వచించినది. **రోమా 8:2** ఈ నియమము ద్వారా ప్రతిమానవుడు చెఱలోను దాస్యములోను మగ్గిపోవుచున్నారు. "...అది చెక్కబడిన విగ్రహములు గల దేశము, జనులు భీకర ప్రతిమలను బట్టి పిచ్చిచేష్టలు చేయుదురు." **యిర్మియా 50:38.** మరణగండమునుండి తప్పించుకొనుటకు మానవ సమాజములో ఒక గౌరవ ప్రదమైన వ్యక్తి పక్షము రోజులు రాత్రులు చీరకట్టుకొని స్త్రీ వలె పండు కొనుట హా స్యాస్పదమైన వార్తగా మనదేశములలో వినిపించబడుట మనమెరుగుదుము గదా!.

తన యౌవనకుమార్తె చచ్చిపోలేదనే భయముతో అర్థరాత్రి మంత్రగాడి దగ్గరకు తీసుకువెళ్ళే మంత్రము వేయించిన ఒక పెంతుకోస్తు విశ్వాసమునకు చెందిన ఒక పిరికి తల్లిని నేను స్వయముగా ఎరుగుదును.

సంఘమునకు సొంత ఆరాధనా స్థలము చాలా అవసరమైయున్నది. దయచేసి ప్రార్థించ మనవి.

మరణ భయముతో మనుష్యులు చేసే మూర్ఖపు, పిచ్చి, అసహ్య, హేయ, నీకృష్ట, నేర, ఘోర కార్యములకు నేటి సమాజము ఒక ప్రత్యక్ష సాక్షి, పుడమి తల్లి అని పిలువబడే ఈ భూగోళము ఒక మూగసాక్షి.

మన భారతదేశము ఈ సంవత్సరము 66వ స్వాతంత్ర్య దినోత్సవము సంబరముగా జరుపుకొనినది. ప్రపంచ జనాభాలెక్కల ప్రకారము సగము మందికి పైగా ప్రజలకు దేవుడే లేడు. మిగతా ప్రజలలో దేవుడున్నాడని నమ్మలేక భయపడే ప్రజలలో అన్ని మతాలవారికంటే మన హైందవ మతస్థులకు అనేక మంది దేవుళ్ళు, దేవతలు ఉన్నారు. వారిలో ఏ ఒక్కరైనా ఈ చెఱ నుండి దాస్యము నుండి నన్ను విడిపించినారు అన్న సాక్ష్యము ఒక్క హైందవ సోదర, సోదరీలు చెప్పినట్లు వినలేదు, చదువలేదు. అట్లే మిగిలిన ఏమతస్థులు సాక్ష్యమిచ్చిన దాఖలాలు లేవు.

క్రైస్తవమతమంటూ ఏదీ లేదు. ప్రభుత్వ మరియు ప్రజల సదుపాయము కొరకు మాత్రమే క్రైస్తవ మతము అని పిలుచుకుంటారు మరియు చెప్పుకుంటారు. క్రైస్తవులు అని అనబడే యేసుప్రభువు శిష్యులు ప్రపంచమంతటా వ్యాపించి ఉన్నారు. శిష్యులైన మాకు మతము లేదు, కులము లేదు, గోత్రము లేదు, పరలోకపు తండ్రియైన అద్వితీయ దేవుడు, మాకెల్లరకు, యేసుక్రీస్తు ప్రభువు రక్తప్రభావము ద్వారా ఈ చెఱ మరియు దాస్యమునుండి విముక్తి నిచ్చి ఏర్పరచబడిన (Chosen) వంశముగాను, రాజులైన యాచక సమూహము గాను (Kingly Priests), పరిశుద్ధజనము (Holy Nation) గాను, దేవుని వంతైన స్వంత సొత్తు (God's very own peculiar treasure) గాను చేసుకొనినాడు.

కారణము! : "కాబట్టి, ఇప్పుడు క్రీస్తు యేసు నందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు. క్రీస్తు యేసు నందు జీవము నిచ్చు ఆత్మయొక్క నియమము (The Law of Spirit of Life in ChristJesus) పాపనియమము నుండి విడిపించెను" **రోమా 8:1-2.** హల్లెలూయా!.

యేసుక్రీస్తు ప్రభువు విదేశీదేవుడు కాదు, స్వదేశీదేవుడు కాడు. మానవులందరిని పాపమరణనియముల ద్వారా సంక్రమించిన చెఱ మరియు దాస్యము నుండి విడిపించు దాత. మోక్ష ప్రధాత.

చదువరీ! నీవు ఒకవేళ ఇట్టి చెఱ మరియు దాస్యము నుండి విడుదల కోరినచో, కన్నులు మూసికొని, మోకరించి యేసుప్రభువా! రక్షించు విడిపించు అని మొరపెట్టు. తక్షణ విడుదల నీకు ఆయన ఇచ్చును. * * *

సంఘమునకు సొంత ఆరాధనా స్థలము చాలా అవసరమైయున్నది. దయచేసి ప్రార్థించ మనవి.



గత 8 సం॥లుగా విజయవాడ మేత్రాసన పీఠాధిపతిగా విశేష సేవలందించి 'విశాఖపట్నం' ఆర్చ్‌బిషప్ గా ఉన్నత స్థానం అలంకరించబోతున్న **బిషప్. మల్లవరపు ప్రకాష్** (ఎడమవైపు) గార్కి మా హృదయపూర్వక అభినందనకుసుమాలు.

1) రెవ॥పి.బి.తుకారామ్, వైజాగ్ (ఎడిటర్, గ్రీన్‌వ్యాలీ)
2) రెవ॥రత్నం ఫ్రాన్సిస్, విజయవాడ
3) పాస్టర్. మారే సాల్మన్ రాజు, విజయవాడ
4) జాన్, విశాఖపట్నం

*"నా ప్రాణమా! ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము"*





*ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్తమైన వారలారా !. నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును.* (మత్తయి 11:28)

**మీకు ఎటువంటి సమస్యలు / దురలవాట్లు ఉన్నా, ఆర్థిక , అనారోగ్యం, కుటుంబ, కోర్టు, సైతాను శక్తులచే పీడింపబడుచున్న వారు.. మాకు తెలియజేయండి. మీ కొరకు ఎల్లప్పుడు మా ప్రార్థన యోధులు, మేము ప్రార్థించడానికి 24 గంటలూ సిద్ధంగా ఉంటాము.**

ఇంకెందుకు ఆలస్యం పై సమస్యల విడుదలకై వెంటనే లెటర్ / ఫోన్ / ఎస్.ఎం.ఎస్ / ఈ-మెయిల్ ద్వారా తెలియజేయండి!

E-mail: gvm_vizag@yahoo.co.in,

Ph : 9866 787 557, 0891-2500307



సంఘమునకు సొంత ఆరాధనా స్థలము చాలా అవసరమైయున్నది. దయచేసి ప్రార్థించ మనవి.

# సండేస్కూల్ పిల్లల కొరకు ప్రత్యేక చిట్టి పొట్టి కథలు / సమాచారములు (ఎపిసోడ్:03)

**EMMANUEL**, Children Ministry.

ప్రియమైన చిన్నారులారా! బాగున్నారా! ఈ రోజు మీకు మంచి కథ చెబుతాను. అయితే దానికంటె ముందు మిమ్ములనందరిని ఒక ప్రశ్న అడుగుతాను. మీలో ఎంత మంది రోజు ప్రార్థన చేసుకుంటున్నారు? రోజు బైబిల్ ఎంత మంది చదువుతున్నారు? ఒకవేళ మీరు ఈ రెండు మంచి పనులు చేయకపోతే ఈ రోజు నుండి ప్రారంభించండి. ఒకవేళ మీరు రోజూ క్రమంతప్పకుండ బైబిల్ చదువుతూ ప్రార్థన చేసుకుంటూ వుంటే దేవుడు మిమ్ములను దీవించును గాక..!

**మీకు తెలుసా! మీరు దేవుని వాక్యాన్ని క్రమంతప్పకుండా చదువుతూ రోజు ప్రార్థన చేసుకుంటూ వుంటే మన గొప్ప దేవుడైన యేసయ్య మిమ్ములందరిని దీవిస్తాడు.**

ఒకసారి రింగు అనే బాలుడు తన తల్లిదండ్రులకు దూరంగా హాస్టల్లో చదువవలసివచ్చింది. తను తన తల్లిదండ్రులను ఎప్పుడు విడిచివుండలేడు. కాని కొన్ని పరిస్థితులవల్ల అలా వుండవలసివచ్చింది. హాస్టల్లో తనకు స్నేహితులు వున్నారు కాని తనకు మాత్రం ఎవరులేన్నట్టుగా అనిపిస్తుంది. ఎప్పుడూ ఎంతో బాధపడేవాడు, ఏమిచేయాలో అర్థమైయ్యేదికాదు, సరిగ్గా చదువుకోలేకపోయేవాడు. తనని ఒంటరితనం వెంటాడుతున్నట్లు అనిపిస్తుంది. ఒకసారి తన హాస్టల్‌కి ఒకటీమ్ వచ్చారు. వారు పాటలు నేర్పించారు. అంతే కాదు యాక్షన్ సాంగ్స్ కూడా నేర్పించారు. వారిలో ఒక అక్క ఒక మంచి కథ చెబుతూ "పిల్లలు మీరు ఎప్పుడు ఒంటరివారు కాదు, ఎందుకంటే యేసయ్య మనతో ఎల్లప్పుడు వుంటాడు. ఆయనే మనకు తోడు, సర్వస్వము. మరి ఆ యేసయ్యను అంగీకరిస్తే ఆయనే మనలను కాపాడుతాడు." అవును పిల్లలు ఆ అక్క ఆ పిల్లలకు చెప్పిన రీతిగ నిజంగా యేసయ్య అంతటి గొప్పదేవుడు.

పిల్లలూ... ఒకవేళ మీరు కూడ ఒంటరిగా తోడు లేక ఆధారము లేకవున్నప్పటికి, ఒకవేళ మీ తల్లిదండ్రులు మిమ్ములను పట్టించుకోకపోయిన, నీ స్నేహితులు నిన్ను గేలిచేసిన, మీరు ఒంటరివారైనా, యేసయ్యను మీ హృదయములోనికి ఆహ్వానించండి. ఆయనను నమ్ముకొనండి. అప్పుడు యేసయ్య తప్పకుండ మీకు తోడుగా వుంటాడు. ఎల్లప్పుడు ఆయన నీతోనే వుంటాడు. ఇక నీకు ఒంటరితనం వుండదు, ఎందుకంటే యేసయ్య మనతో వుంటే ఒంటరితనం మాయం.

రింగుకి చాలా సంతోషంగా వుంది, ఎందుకంటే ఇప్పటివరకు ఉన్న భయం పోయింది. రింగుకి భయం అనిపించినా **కీర్తనలు 23:1** వాక్యం గుర్తుకు తెచ్చుకొనేవాడు, అప్పుడు ఎంతో సంతోషంగా వుండేది.

పిల్లలూ మీరు కూడా ఒంటరివారని బాధపడకండి. యేసయ్య మనకు అన్నివేలలా మంచికాపరి. మరిఇంకెందుకు భయం, మనకు మంచి కాపరి యేసయ్య వున్నాడుగా...ప్రతిరోజు దేవుని వాక్యం చదవండి, ఆ వాక్యము ద్వారా దేవుడు నీతో మాట్లాడి నిన్ను ఆదరిస్తాడు. *** GOD BLESS YOU KIDS ***

"... అప్పుడు నీ దేహమునకు ఆరోగ్యమును, నీ యెముకలకు సత్తువయు కలుగును." - సామెతలు 3:8

సంఘమునకు సొంత ఆరాధనా స్థలము చాలా అవసరమైయున్నది. దయచేసి ప్రార్థించ మనవి.

## ప్రభువుతో నడవడమే
# సిసలైన విశ్వాసం



రెవ. టి.ఎ. ప్రభుకిరణ్ (HYD)

మిసిసిపి నదిలో రెండు చిన్న స్టీమర్లు కలప మోసుకెళ్తున్నాయి. ఆ రెండు పడవల సరంగులూ నువ్వా నేనా అని పోటీపడ్డారు. గమ్యం ఎవరు ముందుగా చేరుతారన్న విషయమై ఇద్దరూ పందానికి దిగారు. ఫలితంగా పడవల వేగాన్ని విపరీతంగా పెంచేశారు. వేగం పెరగడంతో ఇంధనంగా ఉన్న బొగ్గంతా ఖర్చయి అదనపు ఇంధనం అవసరమైంది. పంతం కోసం పడవలోని కలపనే బొగ్గుసాధనంగా వాడటం మొదలుపెట్టారు. అలా పోటీపడి ఒక పడవ గెలిచింది. మరో పడవ ఓడిపోయింది. కాని రెండూ తాము సురక్షితంగా గమ్యం చేర్చవలసిన 'కార్గో'ను వాడి అపఖ్యాతి పాలయ్యాయి. ఆ పడవ పందెంలో గెలిచింది కాని కర్తవ్య నిర్వహణలో ఓడిపోయింది.

మితిమీరిన వేగానికి, నైతిక విలువల పతనానికి ప్రతీకగా మారిన ఆధునిక సమాజంలో చాలామంది జీవితాలు, కుటుంబాలు కూడా ఆపరేషన్ సక్సెస్ కాని పేషెంట్ చనిపోయాడు అన్నట్టుగా తయారయ్యా యి. ఏదో సాధించాలన్న తపనలో పిల్లల పెంపకం అనే ప్రాథమిక బాధ్యతను తల్లిదండ్రులు విస్మరిస్తున్నా రు. 'ఊజు' దేశానికి చెందిన యోబు మహాధనవంతు డు, పేరు ప్రఖ్యాతులున్నవాడు అయినా తన ఏడుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలను తన లాగే భయభక్తుల్లో పెంచాడు. పాపపరిహారార్థం ప్రతి అరుణోదయమూ వారిలో ఒక్కొక్కరి కోసం యోబు దేవుని సన్నిధిలో దహనబలి అర్పించి వారిని పవిత్ర పర్చేవాడు. ఆ కారణంగా అతడు యథార్థవర్తనుడు, న్యాయవంతుడు అసలు లోకమంతటిలో అలాంటి వ్యక్తి లేడని దేవుడే అతని గూర్చి సాక్ష్యమిచ్చాడు **యోబు 1:1-10.** అతని ఆస్తి, ఆరోగ్యం కరిగిపోయి కష్టాలు రోగాలు ఆయన మీద విరుచుకు పడ్డా దేవుని పట్ల అతని భయభక్తులు తగ్గలేదు. అతని విషయంలో దేవుని సాక్ష్యమూ మారలేదు. అదే అతని విజయం!. మన పిల్లలూ, మన కుటుంబం దేవుడు మనకిచ్చిన ఒక అమూల్యమైన బహుమానం. దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును ఈ లోకానికి రక్షకుడుగా పంపాలనుకున్నప్పుడు దేవుడు మరియ, యోసేపు అనే ఒక కుటుంబాన్ని మాధ్యమంగా ఎంచుకున్నాడు. కుటుంబం దేవుని దృష్టిలో ఎంత విలువైనదో దానిని బట్టి అర్థం చేసుకోవచ్చు. మన పిల్లలు ప్రయోజకులు గా, పరిపూర్ణ వ్యక్తిత్వం కలిగిన వారుగా పెరగడానికి అనువైన జీవన పరిస్థితులను, అన్యోన్యతను కుటుంబ ములో సృష్టించుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులందరి మీదా ఉంది. కలలు, కష్టాలు, సుఖాలు, జయాలు, అపజయాలు, ఏడ్పులు, నవ్వులు, జ్ఞాపకాలు, భారాలు అన్నీ అందరూ సమానంగా పరిచర్యని సమిష్టి ఆనందాన్ని పొందే ఒక అద్భుత వ్యవస్థగా దేవుడు కుటుంబాన్ని రూపొందించాడు. కుటుంబములోని సభ్యులంతా పరస్పర ప్రేమలో, పరస్పర గౌరవం అనే సిమెంటుతో అతకబడినప్పుడే ఆయన కోరుకునే ఆదర్శ కుటుంబం ఏర్పడుతుంది. పెనుతుఫానులో ఆశ్రయాన్నిచ్చేది. అలలు ఉధృతమైనప్పుడు ఊరటనిచ్చేది, వడగాల్పుల్లో చల్లటి నీడనిచ్చేది కుటుం బము కాగా ఆ కుటుంబవ్యవస్థే విడాకులు అనే పెనుతుఫానుకు రెపరెపలాడుతూ ఈనాడు సమాజపు మూలాలనే బలహీనపర్చుతోంది. దైవికత, అనుదిన కుటుంబ ప్రార్థన, నిరంతర వాక్యపఠన, తల్లిదండ్రుల జీవితాల్లో భయభక్తులు, యథార్థత.. ఇవే కుటుంబాన్ని పటిష్టంగా ఉంచేవి! ప్రేమకు నిలయంగా ఉన్న కుటు ంబములోని సభ్యుడెన్నడూ ఒంటరివాడు కాడు. దేవునిలో భయభక్తులున్న తల్లిదండ్రులు మాత్రమే భయభక్తులున్న పిల్లల్ని సమాజానికి అందించగలరు. అందుకు మరో దగ్గర దారేదీ లేదు. ఒక వ్యక్తి గొప్ప దనాన్ని అతని కుటుంబ జీవితంలోని పటిష్టతను బట్టే సరిగ్గా అంచనా వేయగలం.

- సాక్షి దినపత్రిక సౌజన్యంతో...

సంఘమునకు సొంత ఆరాధనా స్థలము చాలా అవసరమైయున్నది. దయచేసి ప్రార్థించ మనవి.




SANJEEV KUMAR Ph:91775 07868, 94902 09969

**KUMAR STEEL FABRICATION**

**S.S.RAILING & S.S.GATES**

RAILING, COTS, DOORS, LETTERS, TEAPAI, GATES

A.V.N.College Road Down, Relli Street, VSP-1.


## PENTECOSTAL PASTORS FELLOWSHIP

(A Vision for caring Shepherds with Prayer & Concern)

సపోర్టులు, రిపోర్టులు లేకుండా, దైవసేవకులను ఆత్మీయముగా ఉజ్జీవింపజేస్తున్న PPFలో మీరు సభ్యత్వం తీసుకోవాలనుకుంటే ఈ క్రింది వారిని సంప్రదించండి :

ఫోన్-9246621965, 9866246292, 9989790712.-ప్రార్థించండి.

**2nd OCTOBER 2012-NEW LIFE PENTECOSTAL CHURCH,**
Hanumanthuwaka, Visakhapatnam-40.
**Dr. Rev. Prof. K.Sam Mathew - 9866246292.**

**6th NOVEMBER 2012- JESUS PRAYER FELLOWSHIP,**
K.R.M.Colony, Visakhapatnam-13.
**Pastor. Madey Vijay Kumar - 9989790712.**

**4th DECEMBER 2012**

**THANKS GIVING PRAYER MEETING**

/ Advt. /

సంఘమునకు సొంత ఆరాధనా స్థలము చాలా అవసరమైయున్నది. దయచేసి ప్రార్థించ మనవి.

# యెహోవాయే నాకు బలము శక్తి నిచ్చువాడు

ఇవాంజలిస్ట్. పి.రాణిరామ్.

**"గ్రీన్‌వ్యాలీ"** పత్రిక పాఠకులకు యేసుక్రీస్తు నామములో శుభములు. స్త్రీ యొక్క పాత్ర బైబిల్ గ్రంథములోను, కుటుంబములోను, సంఘములోను, సమాజంలోను ప్రత్యేకించబడినది.

నరుడు ఒంటరిగా ఉన్నాడు. దేవుడైన యెహోవా సాటియైన సహాయమును వానికొరకు చేసెను, పురుషుని కొరకు స్త్రీని నిర్మించెను. బైబిల్ గ్రంథం తెలియజేస్తుంది. స్త్రీ బలహీన మైన ఘటమని ఎరిగి ఆమెను సన్మానించాలి. గౌరవించాలి, ప్రేమించాలి. ఏ స్త్రీ అయితే బలహీనురాలుగా ఉంటుందో ఆమె బలవంతుడైన దేవుని వైపు చూడాలి. ఆయన(యేసు) దగ్గరకు వచ్చినట్లైతే తన బలముతో నింపుతాడు. 18సం॥నుండి దయ్యము పట్టిన యొక్క స్త్రీ నడుము వంగిపోయి చక్కగ నిలబడలేని, నడువలేని పరిస్థితులు, ఎంతో బలహీనతలో ఉన్నప్పుడు దేవుడు ఆమెను చక్కగ నిలబడగలిగేటట్లు స్వస్థపరచినాడు. ఆమె బలహీనత ఆ స్థితినుండి విడుదల పొందింది. **లూకా 13:11.**

ఈ పత్రిక చదువుచున్న ప్రియ చదువరీ! నీవు కూడా బలహీనమైన, లేవలేని, నడువలేని, కూర్చోలేని, పరిస్థితిలో ఉన్నావా? నా యేసయ్యా నిన్ను తన బలముతో నింపి ఆయన నీపట్ల చేసినా వాగ్ధానమును నెరవేర్చుటకు సమర్ధుడు. ఒక చక్కని విషయాన్ని మీకు తెలియచేయాలని ఆశపడుచున్నాను, నీవు ఎన్ని ట్యాబ్లెట్లు, ఇంజక్షన్లు, టానిక్స్, బలమైన ఆహారం తీసుకున్నా ఆ బలం తాత్కాలికమే, కాని నీకు పర్మినెంట్ బలము కావాలంటే యేసువైపు చూడు. **యెషయా 40:29-31.** నీకు సంపూర్ణమైన బలమును, శక్తిని ఇచ్చువాడు ఆయనే. ఆత్మీయముగా నీవు బలవృద్ధిపొందాలని నా యేసయ్యకు ఆశ. ఎంతోమంది స్త్రీలు బలహీనులుగా, ఎప్పుడు నీరసముగా, శక్తి లేనివారుగా ఉంటారు. అందుకే దేవుని వాక్యం ఇలా తెలియజేస్తుంది **యెహోవా కొరకు ఎదురుచూచువారు నూతన బలమును పొందుదురు.** ఆయన కొరకు ఎదురుచూచే అనుభవం నీకు ఉంటే అనుదినం నూతనమైన బలముతో నిన్ను నింపుతాడు. ఏ స్త్రీయైతే ఆయనను ప్రేమిస్తుందో ఆ స్త్రీ బలముతో ఉదయించు సూర్యుని వలె యుండును **న్యాయాధి॥ 5:31.** ప్రవక్తయైన హబక్కూకు అంటున్నాడు –**"ప్రభువగు యెహోవాయే నాకు బలము" హబక్కూకు 3:19** నీవు కూడా భక్తుడైన హబక్కూకు వలె యెహోవాయేనాకు బలము అని చెప్పగలిగితే ఆయన బలమును పొందుకుంటావు.

భక్తుడైన దావీదు కూడా "యెహోవాయే నా బలము" అని అంటున్నాడు. **"చిన్నవారికి, పెద్దవారికి, యౌవ్వనులకు, పురుషులకు, స్త్రీలకు ప్రతిఒక్కరికి సమృద్ధియైన బలము నిచ్చువాడు ఆయనే".** పునరుత్థానుడైన యేసుక్రీస్తు. ఆమెన్!.

* * *

సంఘమునకు సొంత ఆరాధనా స్థలము చాలా అవసరమైయున్నది. దయచేసి ప్రార్థించ మనవి.

# నిజ క్రైస్తవుడు
## THE TRUE CHRISTIAN

రెవ.డా॥. కె. బెంజమిన్,
డి.యస్.పి. (రిటైర్డ్),
విశాఖపట్నం.



## 4. విశ్వాసము FAITH

*గత సంచిక తరువాయి భాగం ....*

**"విశ్వాసం" అనేది ఆశతో ఎదురు చూచే వాటిని గూర్చిన నిశ్చయత, కంటికి కనిపించని వాటిని గురించిన నిర్ధారణ. హెబ్రీ 11:1. గాలిని చూడలేం, దాని శక్తిని చూడగలం. కరెంట్ రూపం తెలియదు, దాని వెలుగును, ప్రభావాన్ని చూడగల్గుతున్నాం. విశ్వాసం కూడా అంతే.**

**1.** విశ్వాసం అనునది మానవ హృదయానికి సంబంధించిన ప్రక్రియ. మానవుడు ఏ పని చేయాలన్నా తన హృదయ స్పందననుబట్టి చేస్తాడు. మానవుని హృదయాలోచనలు తెలిసిన వాడు దేవుడొక్కడే. మానవుడు విశ్వాస జీవితం జీవిస్తున్నాడా లేదా అనేది దేవుడొక్కడే పరిశీలించగలడు. దేవుడు జ్ఞాని కనుక మానవుని విశ్వాసాన్ని తూచగలవాడు ఆయన ఒక్కడే. ఉదాహరణకు కీర్తనాకారుడు **కీర్తన 26:1** లో యెహోవా! నేను నిజాయితీతో బ్రతికేవాణ్ణి, నీ మీదే నమ్మకం వుంచినవాణ్ణి, నాకు సందేహం అంటూ లేదు. గనుక నా పక్షాన న్యాయం జరిగించు అంటాడు. ఇందులో నేను నిజాయితీ కలవాడను, నీ మీదే నమ్మకం వుంచినవాణ్ణి, నాకు సందేహంలేదు- అని మూడు వేరు వేరు మాటలు ఉచ్చరించడం జరిగింది. మానవుడు తనకు కావలసిన పని జరిగించుకోవాలంటే నిజాయితీ గలవాడై, సందేహంలేని విశ్వాసం కలిగి వుండాలి. కీర్తనాకారుడు తన విశ్వాసాన్ని వ్యక్తపరచుకుంటున్నాడు. తనది నిష్కళంకమైన విశ్వాసమని అంటాడు. అదే విశ్వాసంతో దేవుడు నమ్మాడు. కనుక తనకు సరియైన న్యాయం చేయమని కోరాడు. దేవుడు మానవుని యొద్ద నుండి నిష్కళంకమైన విశ్వాసాన్ని మాత్రమే కోరుచున్నాడు. అటువంటి విశ్వాసం ఒక చోటనున్న పర్వతాన్ని మరియొక చోటికి కదిలించగల శక్తివంతమైనదని దాని అర్థం. **హెబ్రీ 11:1-40; మత్తయి 21:21**



**2.** మనం విశ్వాసమునుబట్టి దేవునితో సమాధానం కలిగిఉందాం. **రోమా 5:1** మనమందరం పాపులమే కనుక దేవునికి దూరమయినాము. అందువలన మొదట ఆదాము వలె మనం కూడ మరణశిక్షకు పాత్రులమైనాము. సిలువపై యేసుక్రీస్తు అర్పించిన సజీవయాగం మన పాపాలను సంపూర్ణంగా పరిహరించింది. యేసుక్రీస్తు నందు విశ్వాసము కలిగి దేవుని నమ్ముకొనుట వలన మన పాపములకు క్షమాపణ కలుగుటయే గాక సమాధానము, శాంతి కూడా లభించును.

**3.** కావున విశ్వాసములముగా మనం నీతిమంతులుగా తీర్చబడి, మన ప్రభువైన క్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగి యుండగలము. మరియు క్రీస్తు ద్వారా విశ్వాసము వలన ఆయన కృపయందు ప్రవేశము కలవారమై అందులో నిలిచి దేవుని మహిమను గూర్చిన నిరీక్షణను బట్టి అతిశయపడుదుము. అంతేకాదు గాని శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయందును అతిశయపడుదుము. ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహించిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములో

సంఘమునకు సొంత ఆరాధనా స్థలము చాలా అవసరమైయున్నది. ఉదయమే ప్రార్థించు మనసు.

కుమ్మరింపబడి యున్నది. మనమింకా బలహీనులమైయుండగా క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనుల కొరకు చనిపోయెను. నీతి కొరకు ఒకడు చనిపోవుట అరుదు. అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు; ఎట్లనగా మనమింకనూ పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను. కాబట్టి ఆయన రక్తము వలన ఇప్పుడు నీతిమంతులుగా తీర్చబడి మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రత నుండి రక్షింపబడుదుము. ఏలయనగా శత్రువులమై యుండగా ఆయన కుమారుని మరణము ద్వారా మనము దేవునితో సమాధానపరచబడిన యెడల, సమాధానపరచబడిన వారమై, ఆయన జీవించుట చేత మరి నిశ్చయముగా రక్షింపబడుదుము. అంతేకాదు మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మనం దేవునియందు అతిశయపడుచున్నాము. ఆయన ద్వారానే మనము ఇప్పుడు సమాధాన స్థితి పొందియున్నాము.

**4.** పరిశుద్ధ గ్రంథము పాత నిబంధనలో జరిగిన అన్ని సంఘటనలు మెస్సీయా ఆగమనం గురించి చెప్పుచున్నది. ఒక రక్షకుడు ఇశ్రాయేలీయుల దేశంలో జన్మించుటకు దేవాదిదేవుడు ఏర్పాట్లు చేసెను. అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులతో తమ సంతానమును ఇసుకరేణువుల వలెను ఆకాశంలో నక్షత్రముల వలెను అభివృద్ధి చేసెదనని యెహోవా వారికి వాగ్దానం చేసియున్నాడు. దావీదు వంశములో రక్షకుడు జన్మిస్తాడని ప్రవక్తలు ప్రవచించిరి. పాతనిబంధనలో ఆఖరి ప్రవక్త మలాకీ. ఆయన తరువాత 400 సంవత్సరముల వరకూ మరియొక ప్రవక్త లేడు. తరువాత ఇశ్రాయేలీయుల ప్రవక్తల ప్రవచనములు విశ్లేషించి దేవునిచే వాగ్దానం చేయబడిన రక్షకుడు ఎవరైయున్నది రూఢిగా తెలుసుకొనిరి. ప్రవచింపబడిన రక్షకుడు దావీదు వంశములో జన్మించుట జరిగెను. ఆయన పేరు "రక్షకుడు" అను అర్థమిచ్చు యేసు. ఆయన కేవలం ఇశ్రాయేలీయులకు మాత్రమే రక్షకుడు గాక భూదిగంతముల నివాసులందరికీ రక్షకుడు. **యెషయా 45:22** ఆయన నన్ను రక్షించుటకు పరలోక ఐశ్వర్యాన్ని విడిచి ఈ లోకమునకు వచ్చెనని మరియు మన పాపముల కొరకు సిలువమీద మరణించి తిరిగి లేచెనని విశ్వసిద్దాం. హేబెలు, నోవహు, అబ్రహాము, ఇస్సాకు, యాకోబు, యోసేపు, యెహోషువ, సమూయేలు మరియు దానియేలు – యెహోవా దేవుని యందు విశ్వాసముంచిరి. అబ్రహాము విశ్వాసులకు తండ్రి అని పిలువబడెను. వాగ్దాన స్థలములు వారు చూడకమునుపే వారు యెహోవాను దేవుడని నమ్మి ఆయనను ప్రేమించిరి. దేవుని కుమారుడైన యేసుక్రీస్తునందు విశ్వాసముంచు ప్రతివాడును రక్షించబడునని బైబిలు చెప్పుచున్నది.



**5.** విశ్వాసంలేని జీవితం మృతమైనదని ఎరిగి, ఆయనయందు విశ్వాసముంచి మనమందరము ఆయన రాక కొరకు ఎదురుచూస్తూ, ఆయన రాజ్యంలో పాలిభాగస్తులమవుదాం! అబ్రాహాము యెహోవాను నమ్మెను, ఆయన అది అతనికి నీతిగా ఎంచెను. **ఆది॥ 15:6**

**6.** రాజగు నెబుకద్నెజరు బంగారు ప్రతిమను యొకటి చేయించి బబులోను దేశములోని "దూరా" యను మైదానములో దానిని నిలువబెట్టించి దేశంలోని అందరూ దానికి సాగిలపడవలెనని ఆజ్ఞ ఇచ్చెను. అయితే నెబుకద్నెజరు మంచి పదవిలో నియమించిన షద్రకు, మేషాకు, అబేద్నెగో అను యూదులు రాజాజ్ఞను తిరస్కరించిరి. దానితో ఉగ్రుడైన నెబుకద్నెజరు అగ్నిగుండములో వారిని పడవేయించెను. కాను తాము అచంచల విశ్వాసముతో నమ్మిన వారి దేవుడు వారిని అగ్ని గుండము నుండి రక్షించెను. రాజైన నెబుకద్నెజరు వారి దేవుడు పూజార్హుడని తెలిసికొని వారిని బబులోను సంస్థానములో హెచ్చించెను. **దానియేలు 3:1-30** చదువరీ! అలాంటి విశ్వాసం కలిగి ఉన్నావా?

సంఘమునకు సొంత ఆరాధనా స్థలము చాలా అవసరమైయున్నది. దయచేసి ప్రార్థించండి.

**7.** సున్నతిలేని ఫిలిష్తీయుడైన గొల్యాతు పలికిన ప్రగల్భాలు విని, యెష్షయి కుమారుడైన దావీదు ఏ ఆయుధములు లేకుండానే తన దేవునిపైవున్న గాఢ విశ్వాసంతో యెహోవా నామము పేరిట గొల్యాతుపై యుద్ధమునకు వెళ్ళి, ఇశ్రాయేలీయుల దేవుడే శక్తిమంతుడని తెలియచేస్తూ రాయి-వడిశెలతో గొల్యాతును చంపెను. **1 సమూ॥ 17:1-54.** పై రెండు సంఘటనలు మరియు దానియేలు సింహముల నుండి రక్షింపబడుట విశ్వాసమునకు చక్కటి నిదర్శనాలు.

**8.** యేసుప్రభువుచే ప్రశంసించబడిన విశ్వాసము: అన్యుడైన శతాధిపతి యేసుప్రభువునకు తన విన్నపాన్ని తెలియచేసినప్పుడు "మాట మాత్రము సెలవిమ్ము- నీ దాసుడు స్వస్థపడును" అని తనను తాను తగ్గించుకొని ప్రార్థించాడు. ఇశ్రాయేలులోనైనను ఇంతటి విశ్వాసాన్ని చూడలేదు అని ప్రభువువారు శతాధిపతిని మెచ్చుకొన్నారు. పండ్రెండేళ్ళ నుండి రక్తస్రావముతో బాధపడుచున్న ఒక స్త్రీ తన జీవనోపాధియంతయు వైద్యులకు వ్యయం చేసి స్వస్థత పొందనిదై, యేసుప్రభువు వస్త్రపుచెంగును మాత్రం ముట్టిన స్వస్థత పొందగలను అను విశ్వాసముతో ఆయన వస్త్రపు చెంగు ముట్టి స్వస్థత పొందెను. **లూకా 8:43-48.**



**9.** బర్తిమయి యను గ్రుడ్డి భిక్షకుడు నజరేయుడైన యేసు తనకు దృష్టి కలుగజేయగలడు అని విశ్వాసముతో నమ్మి యేసు ఆ దారిన వచ్చినప్పుడు-దావీదు కుమారుడా! యేసూ, నన్ను కరుణింపు మని కేకలువేసి, విశ్వాసముతో దృష్టిపొందెను.

**దృఢ విశ్వాసం - రూఢియైన విశ్వాసం** వచ్చే సంచికలో

*** **తరువాయి భాగం వచ్చే సంచికలో ....** ***

**ఈ నెలలో** మొదటి సంవత్సరపు వివాహము దినోత్సవము జరుపుకొనుచున్న ఈ నూతన దంపతులకు **(కరుణాకర్, దైవజ్యోతి)** **గ్రీన్‌వ్యాలీ** సంఘమునుండి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.






**" ... నీ కొట్లలో ధాన్యము సమృద్ధిగా నుండును... "** (సామె॥3:9,10)

- దేవుడు ఈ వాక్యభాగము ప్రకారము మిమ్మును,

మీ పిల్లలను సమృద్ధిగా దీవించి, ఆశీర్వదించును గాక! ఆమెన్!.

# ప్రతిదానికి కారణం ఉంది



రెవ॥ రత్నం ఫ్రాన్సిస్
విజయవాడ

**దే**వునికి స్తోత్రం! దేవునికి ప్రియమైన 'గ్రీన్‌వ్యాలీ' పాఠకులకు శుభములు. సర్వశక్తిమంతుడు, సర్వవ్యాప్తియైన జీవముగల దేవుడు అకారణముగా ఏదీ చేయడని ఆదికాండము నుండి ప్రకటన గ్రంథము వరకు ఏకాగ్రతతో చదివితే తేటగా తెలుస్తుంది. ఈ అంశము మీద వివరించడానికి మనకు లేఖనాలలో పుంఖాను పుంఖాలుగా రిఫరెన్సులు ఉన్నప్పటికీ...క్లుప్తంగా కొంత విషయాలు చదువుకుందాము. గాఢాంధకారములో ఒకదీపము వెలుగునిచ్చినట్లు గానే, పాపమెక్కడ విస్తరించెనో అక్కడ కృప అపరిమితముగా విస్తరిస్తుంది. చిన్న ఉదా॥ యాకోబు అంటే మోసగాడ(పాపమ)ని విధితమే. అటువంటివాడు దేవుని(సన్నిధి) తో రాత్రి తెల్లవారు వరకు పెనుగులాడి, ఇశ్రాయేలుగా మార్చబడ్డాడు. భూత భవిష్యద్వర్తమానములు యేసయ్యకు తెలుసు. కాబట్టి దేవునియందు ప్రియమైన వారలారా! యాకోబుని మనము మొదట మోసగాడనుకున్నాము, కాని ఇశ్రాయేలుగా మార్చబడడానికే ఆ పేరుపెట్టబడిన కారణం దేవునికి ముందే తెలుసని మనం జ్ఞాపకం చేసుకోవాలి. యోబు నీతికి – భక్తికి నిదర్శనం. కాని, అతని భార్య బావలు – బలహీనతల్ని ఇష్టపడలేదు, ఓర్పువహించి రెండంతలు ఆశీర్వాదాన్ని పొందుకున్నాడు. **యోబు 2:10** చివర వరకూ.

అదే విధముగా **ఆది.కా॥ 37 అధ్యా॥లో** యోసేపుని పసివాడని కూడ చూడక స్వంత అన్నలు గుంటలోపడవేసి, ఆనక ఇష్మాయేలీయులకు ఇరవై వెండి తులము లకు అతనిని అమ్మివేసారు. వీళ్ళ కారణం వీళ్ళదైతే, ఆశ్చర్యకరుడైన దేవుని కారణం **ఆది.కా॥41:38-40** దేవునిది. లోకరీత్యా అందరి దృష్టి (ఉద్దేశం) లో జక్కయ్య సుంకం వసూలు చేసే కాంట్రాక్టర్ లేదా ధనవంతుడు, పాపియనీ. మరి దేవునికి కారణం తెలుసు. తన ద్వార అతని ఇంటికి రక్షణకలుగుతుందని, తన ఆస్తిలో సగము బీదలకిచ్చే విధముగా జక్కయ్య మారుమనస్సు పొందుతాడని.

ప్రియమైన గ్రీన్‌వ్యాలీ చదువరీ! మనదైనందిన జీవితములో ఎత్తుపల్లాలు దేవునికి తెలుసు. ఛ! కొద్దితేడాలో ట్రెయిన్ మిస్సయిందని బాధపడిన ఒక వ్యక్తి మరుసటి రోజున అదే రైలు ప్రమాదానికి గురై అనేకమంది మరణించారనే వార్త విని ఆ రైలులో తాను ప్రయాణించనందుకు సంతోషించాడు.

**యోహాను 9:1-10** లో ఆయన (యేసు) మార్గమున పోవుచుండగా పుట్టుగ్రుడ్డి యైన యొక మనుష్యుడు కనబడినపుడు– శిష్యులు చెప్పుకుంటున్న కారణం– బోధకుడా, వీడు గ్రుడ్డివాడై పుట్టుటకు ఎవడు పాపము చేసెను? వీడా, వీని కన్న వారా? అని ఆయనను అడుగగా! యేసు–వీడైనను వీని కన్నవారైనను పాపము చేయలేదు గాని, దేవుని క్రియలు వీనియందు ప్రత్యక్షపరచబడుటకే వీడు గ్రుడ్డివాడుగా పుట్టెను, గమనించారు కదూ!. మార్త మరియలతో పాటు బేతనియాలో అందరికీ తెలుసు లాజరు చనిపోయి 4రోజులక్రితం సమాధి చేయబడ్డాడని, దాని కారణం **యోహాను 11:4** యేసయ్యకు తెలుసు, కాబట్టే ఈ వ్యాధి మరణము కొరకు వచ్చినది కాదు గాని, దేవుని కుమారుడు దానివలన మహిమపరచబడునట్లు దేవుని మహిమ కొరకు వచ్చినదనెను. ఈ పెళ్ళి రద్దయింది. నా వస్తువు పోయింది. ఇలా మనకు ఏ సమస్య వచ్చినా దేవుని (చిత్తం) కారణం ఏదైనా ఉందేమో? యెడతెగక ప్రార్థన చేద్దాం. ఎన్ని తలచినా, ఏది అడిగినా జరిగేది యేసు చిత్తమే. ఆమెన్!.

* * *

"... అపరంజి సంపాదించుటకంటె జ్ఞానలాభము సంపాదించుట మేలు." - సామెతలు 3:14

సంఘమునకు సొంత ఆరాధనా స్థలము చాలా అవసరమైయున్నది. దయచేసి ప్రార్థించ మనవి.







గ్రీన్‌వ్యాలీ సంఘములో సండేస్కూల్ పిల్లలు దేవుని వాక్యమును చెప్పుచున్న దృశ్యమాలిక.

## ప్రతీనెలా ....

**గ్రీన్‌వ్యాలీ** పత్రికలో మీ ప్రకటనలు ప్రకటించడమే ఈ పత్రికను పోషించినట్లు! పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం, జ్ఞాపకార్థ కార్యక్రమములు, పండుగ శుభాకాంక్షలు మొదలగు ప్రకటనలు పంపి, ఈ పత్రిక ఎదుగుదలకు, పోషణకు సహకారం అందించండి.

- ఎడిటర్

## గ్రీన్‌వ్యాలీ సంఘ కార్యక్రమములు

**ప్రతీ ఆదివారం ఆరాధన** -అందరూ ఆహ్వానితులే..

ఉదయం 10:00 గం॥ల నుండి మధ్యాహ్నం 1:00 గం॥ల వరకు మరియు ఉ॥ 11:00 గం॥ నుండి మ॥ 12:00 గం॥ల వరకు సండే స్కూల్.

**ప్రతీ మంగళవారము** మధ్యాహ్నం 2:00 గం॥ల నుండి 4:00 గం॥ల వరకు స్త్రీల కూడిక.

**ప్రతీ గురువారము** మ॥ 3:30 గం॥ల నుండి సా॥ 5:30 గం॥ల వరకు. స్థలం : తోటగరువు, కొండ శివారు ప్రాంతం, ఆరిలోవ.

**ప్రతీ శుక్రవారము** ఉ॥ గం॥ 11.00 నుండి మ॥ 3 గం॥ల వరకు ఉపవాస కూడిక. ప్రతీ నెల రెండవ శుక్రవారం రాత్రి 10 గం॥ల నుండి తెల్లవారుజామున 5 గం॥ల వరకు సంపూర్ణ రాత్రి ప్రార్థన జరుగును.

**ప్రతీ నెల** ఆఖరి మూడు రోజులు ఉపవాస ప్రార్థనలు సమయము : ఉ॥ 11:00 గం॥ నుండి మ॥ 3:00 గం॥ల వరకు

**ప్రతీ నెల మొదటి శనివారము** ఉ॥ 10:00 గం॥ నుండి మ॥ 4:00 గం॥ల వరకు సువార్త ప్రచారం.

## స్తుతించండి

1. నిర్మల విజయ్‌కుమార్ గారి విదేశీ ప్రయాణములో తోడైయున్న దేవుని స్తుతించండి.
2. గంటా.పైడిరాజుని ఘోర ప్రమాదము నుంచి కాపాడిన దేవుని స్తుతించండి.
3. లక్ష్మీదానమ్మ, సహో॥రమాదేవి గార్లకు ఇచ్చిన మంచి ఆరోగ్యము బట్టి దేవుని స్తుతించండి.
4. సామ్యూల్ గారి కుటుంబములో దేవుడు చేసిన ఆశ్చర్యకార్యములు బట్టి దేవుని స్తుతించండి.
5. సంజయ్, పద్మలకు ఇచ్చిన సంతానమును బట్టి దేవుని స్తుతించండి.
6. ప్రసాద్ గారికి దేవుడు ఇచ్చిన పాపను బట్టి దేవుని స్తుతించండి.

## ప్రార్థించండి

1. సహో॥ ముంతాజ్, విజయలక్ష్మి, గార్లకు దేవుడు సంతానం దయచేయులాగున.
2. ఆచార్య. పల్లంశెట్టి (ఎ.యు) గారి ఉన్నత పదవి కొరకు దేవుని విజయం అనుగ్రహించులాగున.
3. పాస్టర్ స్వామి(ఏలియా) గారి ఆరోగ్యము, వారు చేయుచున్న పరిచర్య కొరకును ప్రార్థించండి
4. శ్రీమతి మేరీ రత్నం (రాజమండ్రి) గారి ఆరోగ్యం, కుటుంబము కొరకును ప్రార్థించండి.
5. సిస్టర్ అనూరాధ, భాగ్యలక్ష్మి, సహో॥ రాకేష్ రాజ్ (మద్రాస్), జయరాజ్ గారు, ఉషాంజలి, శ్యామ్ ప్రసాద్ గారు, రాణి రాజశేఖర్, సుధాకర్, గార్ల ఆరోగ్యముల కొరకు.
6. సహో॥ లక్ష్మి జీవమణి (ప॥గో॥జిల్లా), లిల్లీ, ఆశీర్వాదం, సహో॥ సూర్యకాంతమ్మ గార్లకు ఇంకా మంచి ఆరోగ్యము కొరకు.
7. సిస్టర్ స్వర్ణలత కుటుంబం కొరకు, వారి బిడ్డల చదువుల కొరకు, సొంత ఇంటి కొరకు.
8. **సంఘము ఐక్యత, ఆత్మల రక్షణ మరియు అభివృద్ధి కొరకు.**
9. చంద్రరాజు, ప్రేమ్‌చంద్ గార్ల వ్యాపార అభివృద్ధి కొరకును, మంచి ఆరోగ్యం కొరకు.
10. శైలేస్‌రావు, డేవిడ్ యేసుపాదం, మేరీ పాల్ గార్ల సంపూర్ణ ఆరోగ్యం కొరకు.
11. శ్రీమతి శ్రీలత కిషోర్ గారి ఆరోగ్యము, ఆర్థిక సమస్యలను అధిగమించునట్లు మరియు వారి బిడ్డలు చదువు కొరకును, మంచి ఉద్యోగం కొరకును ప్రార్థించండి.
12. మలేషియా, సింగపూర్ దేశాలలో జరుగుతున్న తెలుగు పరిచర్యల కొరకు ప్రార్థించండి.
13. సహో॥ సంజయ్‌కుమార్, పద్మల ఆరోగ్యము కొరకు ప్రార్థన చెయ్యండి.
14. **గ్రీన్ వ్యాలీ సంఘ యౌవ్వనస్థుల వివాహాల కొరకు ప్రార్థన చెయ్యండి.**
15. బైబిల్ కాలేజీలలో చదువుతున్న విధ్యార్థుల కొరకు, వారి అవసరతలు తీర్చబడులాగున ప్రార్థన చెయ్యండి.
16. స్వరూప్ కుమార్ గారి కుమార్తె స్ఫూర్తి ఉద్యోగము కొరకు ప్రార్థించండి.
17. సహో॥మాధురి గారి కుటుంబము, చరణ్ చదువు నిమిత్తము కొరకు ప్రార్థించండి.
18. శ్రీమతి అమూల్య(శిరీష) గారి కుటుంబము కొరకు ప్రార్థించండి.
19. సామ్యూల్ గారి కుటుంబము యొక్క కోర్టు సమస్యల విడుదల కొరకై ప్రార్థించండి.
20. శ్రీమతి లావణ్య, శ్రీనివాస్ కుటుంబము యొక్క రక్షణ కొరకు ప్రార్థించండి.
21. సహో.రిబ్కాను పీడిస్తున్న దురాత్మ శక్తుల నుండి విడుదల కొరకు ప్రార్థించండి.
22. సహో.ప్రసాద్ గారి కెనడా దేశము ప్రయాణం కొరకు ప్రార్థించండి.

**ముఖ్య ప్రార్థన అవసరత**

సంఘమునకు **సొంత ఆరాధనా స్థలము** చాలా అవసరమైయున్నది. దయచేసి ప్రార్థించ మనవి.

// ఈ పత్రిక ఉచితం కాదు //

## గ్రీన్‌వ్యాలీ సంఘమునందు దేవుడు జరిగించిన అద్భుతకార్యాలు :

**నా పేరు రాములమ్మ.** నేను దేవునిని నమ్మితిని. 31/12/2004 దేవుడు నాకు అన్ని ఇచ్చియున్నాడు. ఇచ్చిన తరువాత దేవున్ని నేను మరచిపోతిని. ఆదివారము నాడు బంధువులతో ఎక్కువగా గడిపితిని, దేవుని మరిచిపోయాను. కాని, దేవుడు నన్ను మరచిపోలేదు. నాకు షుగర్ వ్యాధి వచ్చింది, 475 షుగర్‌తో చాలా బాధపడ్డాను. గత సం॥లో తిరిగి దేవుని మీద ఆనుకున్నాను, సంఘము ప్రార్థించగా దేవుడు నామీద కనికరించి కరుణచూపి నాకు స్వస్థతను ఇచ్చినారు. దేవునికే మహిమ కలుగును గాక!. నా కొరకు ప్రార్ధన చెయ్యండి. అన్నీ ఇచ్చిన దేవునికి స్తోత్రం.



**నా పేరు మీనా.** నేను దేవుడిని నమ్ముకున్నాక నాపట్ల ఎన్నో మేలులు చేసారు. కిడ్నీలో రాళ్ళు ఉన్నా సరే, ఎంతో బాధపడి హాస్పిటల్ వున్న నాకు దేవుడు తోడైయున్నారు. ఎంతో మంది డాక్టర్లను దేవుడు ఏర్పాటు చేసాడు. హైదరాబాద్‌లో ఈ 3నెలలు దేవుడు కాచి కాపాడాడు. నేను 1వ సారి హైదరాబాద్‌కి వెళ్ళినప్పుడు కిడ్నీలో రాళ్ళు వచ్చాయి. అప్పుడు ఒక్క నొప్పి కూడా లేదు. కిడ్నీలో రాళ్ళు ఏమైపోయాయో తెలీదు. ఆశ్చర్యకరుడైన యేసుక్రీస్తునకు సమస్త మహిమ కలుగును గాక! నా కొరకు ప్రార్థించిన దైవజనులకు, సంఘమునకు నా కృతజ్ఞతాస్తుతులు చెల్లించుకొనుచున్నాను. ఆమెన్!.





**నా పేరు రాజు.** నేను డైలీవేజ్ కరంట్(ఎలక్ట్రికల్) వర్క్స్ చేస్తుంటాను. మేము ఒక బిల్డింగ్‌లో పనిచేస్తుండగా గ్రౌండ్ ఎర్త్ అయ్యి కరంట్ ప్రవహిస్తుంది. వెంటనే మేము 3వ అంతస్థు నుండి క్రిందికి దుమికాము. దేవుడు గొప్ప ప్రమాదము నుండి తప్పించాడు. దేవునికే మహిమ.



## " ఉత్సాహముగా ఇచ్చు వారిని దేవుడు ప్రేమించును.... " - 2 కొరింథీ 9:7

### - ఈ పరిచర్య కొరకు తమ వంతు కానుకలను (విరాళములను) పంపినవారు : -

1. జయపాల్ గారు (బాలయ్య, విశాఖ) - రూ. 500/-
2. ఎల్.స్వర్ణ గారు (విశాఖపట్నం) - రూ. 600/-
3. ఆర్.కీర్తన గారు (విశాఖపట్నం) - రూ. 200/-
4. బేబి అశ్రితా గారు (విశాఖపట్నం) - రూ. 2000/-


### గ్రీన్‌వ్యాలీ ఆధ్యాత్మిక మాస పత్రిక ప్రకటన వివరాలు

**1/4 పేజీ - రూ.300/- 1/2 పేజీ - రూ. 600/-**

**ఫుల్ పేజీ - రూ. 1000/-**

**మరియు సామాన్య జనన, మరణ, వివాహ వార్తలు రూ.200**

ప్రస్తుతం ఈ నామకార్డ రేట్లను మనసులో వుంచుకొని మీ కుటుంబ, వ్యక్తిగత, వ్యాపార ప్రకటనలు పత్రికకు పంపించి ఈ పత్రిక నిత్యం నడిపించడానికి మీ సహకారం అందించాల్సిందిగా క్రీస్తు ప్రేమలో మిమ్మలను కోరుతున్నాము. ప్రకటనలతో సంబంధం లేకుండా **సంవత్సరమంతా పత్రికను పోస్టు ద్వారా పొందగోరువారు కనీసం రూ.200/-** లను ఎం.ఒ. ద్వారా పొంది పంపవచ్చు. - కృతజ్ఞతతో *మీ ప్రతికా సంపాదకుడు*


సంఘమునకు సొంత ఆరాధనా స్థలము చాలా అవసరమైయున్నది. దయచేసి ప్రార్థించ మనవి.




## PASTOR.YESANNA

**(1947 - 2012)**

Pastor. Yesanna - the Founder and President of 'Hosanna Ministries' is a God chosen vessel. He is being used mightily by God both nationally and internationally. Our deep Condolscence for their Ministry Members, their Family Members.

**GREEN VALLEY MINISTRIES**
VISAKHAPATNAM

మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడ ముట్టించితిని
విశ్వాసము కాపాడుకొంటిని నా కొరకు నీతి కిరీటము ఉంచబడియున్నది. 2 తిమోతి 4:7-8

## ప్రథమ వర్ధంతి




అంతర్జాతీయ సువార్తికులు, అద్భుత ఘడియ టి.వి.వర్తమానికులు, క్రీస్తు ముద్దుబిడ్డ, అనేకులకు ఆత్మీయ తండ్రి బిషప్ డా॥ M.S.శాంతవర్ధన్ గారు మామధ్య లేక సంవత్సరము గడిచిననూ అది నిన్నటి వలె ఉన్నది.

**GREEN VALLEY MINISTRIES**
SHIVAJIPALEM, VISAKHAPATNAM-17

వారి కుటుంబానికి, ఎల్లదాయి చర్చి సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి

### మీరు వేటిని స్పాన్సర్ చేయవచ్చు ...

పత్రిక ప్రచురణకు అయ్యే ఖర్చును, పాంప్లెట్స్, చర్చి పేరుతో గల బోర్డ్, ప్రింటర్, స్కానర్, వీడియో కేమ్‌కార్డర్, ఫోటో కెమేరా, కుర్చీలు, టేబుల్స్, వాయిద్య పరికరాలు, చర్చికి అవసరమైయే సౌండ్ సిస్టమ్, .... ఇతర వస్తువులు, వస్త్రములు, బట్టలు... మొ॥

దేవుడు మిమ్ములను ప్రేరేపించునకొలది మీరు వేటినైనా స్పాన్సర్ చేయవచ్చు,

" మేలు చేయుట నీ చేతనైనప్పుడు, దాని పొందదగినవారికి చేయకుండా వెనుకతీయకుము."
సామెతలు 3:27

**దేవుడు మిమ్మును ప్రేరేపించినకొలది ఈ పత్రిక పరిచర్యకు స్పాన్సర్ చేయాలనుకునే వారు మీ అర్పణలను CHEQUE / D.D. / M.O. / ONLINE ద్వారా పంపించవచ్చు.**

**ONLINE** : **Andhra Bank, G.V.M.W.A.**, A/c No. **063310011020800**
**SBI Bank, P.B. Tukaram,** A/c No. **30707624843**


మా చిరునామా
P. B. TUKARAM, **Pastor**
Post Box. No:139, Sivajipalem, Visakhapatnam-530 017, A.P.
**Cell :** 9866 787 557. **E-mail :** gvm_vizag@yahoo.co.in


"... అప్పుడు నీ మార్గమున నీవు సురక్షితముగా నడిచెదవు; నీ పాదము ఎప్పుడును తొట్రిల్లదు." - సామె॥ 3:23

సంఘమునకు సొంత ఆరాధనా స్థలము చాలా అవసరమైయున్నది. దయచేసి ప్రార్థించ మనవి.

L. PRAVEEN



BIRTHDAY'S



K. MADHU KUMAR

## THOUSAND TIMES BLESSINGS.

BIRTHDAY (LASTMONTH)



AMITH KADIMIPALLI



**గ్రీన్‌వ్యాలీ సంఘ సభ్యుడైన సంజీవ్‌కుమార్ గారి యొక్క నూతన షాపును (రెల్లివీధి, ఏ.వి.యన్ కాలేజి) ప్రారంభోత్సవము చేయుచున్న రెవ.పాస్టర్.పి.బి.తుకారామ్ గారు మరియు సంఘ సభ్యులు.**





ఈ కార్యక్రమములో పాల్గొన్న వారు : బ్రదర్.పోల్‌రాజు, బ్రదర్.స్టీఫెన్,
సహో.శ్యామ్ ప్రసాద్ గారి కుటుంబము, సహో.సంజీవ్ కుమార్, మొద॥లైన పెద్దలు.

POSTAL REGN. NO. VSP/173/2011-13
RNI No. APTEL/2010/35254.




## HAPPY WEDDING ANNIVERSARY





కరుణాకర్, దైవజ్యోతి దంపతులకు వివాహ సర్టిఫికెట్‌ను అందజేస్తున్న
దైవజనులు రెవ.పాస్టర్.పి.బి.తుకారామ్ గారు (Green Valley Ministries, VSP)





నిర్మల్, దివ్య దంపతులకు ప్రార్ధన ద్వారా ఆశీర్వాదమును అందిస్తున్న
దైవజనులు రెవ.పాస్టర్.పి.బి.తుకారామ్ గారు (Green Valley Ministries, VSP)

**From : Editor Green Valley,** Rev. P. B. TUKARAM,
P.Box No:139, Sivajipalem, Vizag-530 017, A.P.
**Cell:**9866 787 557. **e-mail :** gvm_vizag@yahoo.co.in

**OWNED, EDITED, PRINTED & PUBLISHED BY** : **Rev.P.B.Tukaram**, D.No:9-6-30, Shivaji Park Road, Shivaji Palem, Vizag-17, A.P., INDIA. **Printed at : GBL Graphics & Printers, #28-9-14, Jaleel Street, Arundelpet, Vijayawada-2, A.P., INDIA.**